రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి తదితరులు

వికారాబాద్, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా నిత్యం సగటున గంటకు 400, జిల్లాలో ఒకటి వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటి నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ రహదారులపై అధిక సంఖ్యలో జరుగుతున్నాయని, తరచూ ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి వేగ నిరోధకాలు (స్పీడ్ బ్రేకర్లు), సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు, రెవెన్యూ, ఎంపీడీఓ, పురపాలక కమిషనర్, పంచాయతీ కార్యదర్శి, ఎంవీఐ, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల ఇంజినీర్లను భాగస్వాములను చేస్తూ కమిటీ వేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించకపోవడంతోనే అధికంగా మృత్యువాత పడుతున్నారన్నారు. అలాగే తాగి నడిపినందువల్ల కూడా ప్రమాదాల పాలవుతున్నారన్నారు. తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, జిల్లా రవాణాధికారి వెంకట్‌రెడ్డి, ఈఈలు ఉమేష్, శ్రీధర్‌రెడ్డి, వికారాబాద్, తాండూర్, పరిగి డీఎస్పీలు శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, కరుణసాగర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా కొండారెడ్డిపల్లి

కొడంగల్: సౌర(సోలార్) విద్యుత్‌తో దీపాలు వెలిగించేందుకు కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకొన్నట్లు ట్రెడ్‌కో ఛైర్మన్ వావిరాల అనిల తెలిపారు. శనివారం ఆమె, విద్యుత్తుశాఖ చీఫ్ ఇంజినీర్ ఆనంద్‌లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపతిరెడ్డితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 153 కుటుంబాలను సర్వే చేశామన్నారు. విద్యుత్తు శాఖ ఎస్ఈ సంజీవ్‌రెడ్డి, ఏడీ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

మీ గుండె చప్పుడు.. వినండి!

నేడు ప్రపంచ హృదయ దినోత్సవం



కల్తీతో మరింత ప్రమాదం



ఇటీవల కాలంలో అన్ని కల్తీ అవుతున్నాయి. నూనె విషయంలో ఇది మరింత ఎక్కువగా ఉంది. వికారాబాద్ జిల్లా మర్పల్లి, తాండూరు వంటి ప్రాంతాల్లో అల్లం, వెల్లుల్లి పేస్టును కల్తీ చేస్తున్నారు. ఇక నాలుగు జిల్లాల్లో కల్తీ నూనె, నెయ్యిని యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. వీటిని వాడుతూ నన్ను బాధిస్తున్నారు.

ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాల్లో ఇటీవల పాతికేళ్లు కూడా నిండని యువత గుండెపోటుతో మరణించిన ఘటనలున్నాయి. తాజాగా పదో తరగతి విద్యార్థి ఇదే రీతిలో ప్రాణం కోల్పోయాడు. దీనికి ఒక్కటే కారణం జంక్‌ఫుడ్‌కు అలవాటు పడటమే. ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో శుచి, శుభ్రత లేని ఆహారం తింటున్నారు. కొవ్వు, నూనె ఎక్కువగా వాడుతున్నవి ఇష్టానుసారంగా తింటుండటం నాకు చేటు చేస్తోంది. వైద్యులు. . అలాంటివి తినొద్దని చెబుతున్నా మీరు వినట్లేదు. ఒకప్పుడు ఎక్కడో ఓ చోట కనిపించే ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు.. ఇప్పుడు అడుగడుగున కనిపిస్తున్నాయి. మారుమూల గ్రామాలకూ పాకింది. నాలుగు జిల్లాల్లో వెయ్యికి పైగా ఉన్నట్లు అంచనా.

జిల్లాల్లో గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ● సంగారెడ్డి 22 ● మెదక్ 48 ● సిద్దిపేట 72 ● వికారాబాద్ 42

నూనె తగ్గించుకోవాల్సిందే..



నూనె విషయంలో జాగ్రత్తలు పాటించడం ప్రధానం. ప్రస్తుతం వేరుశెనగలు, ఇతరత్రా వాటి ధరలు అధికంగా ఉన్నాయి. నూనె తక్కువ ధరకు అమ్ముతున్నారంటే కాస్త ఆలోచించాల్సిందే. నిత్యం 20 గ్రాములు మాత్రమే వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. నెలకు అర లీటరు మించి వాడరాదు. గ్రామాల్లో ఇప్పటికీ వందేళ్లు దాటిన వారున్నారు. వారు నన్ను ఎంత బాగా చూసుకుంటున్నారో అర్థం చేసుకోండి.

అత్యవసరంలో సీపీఆర్ ఇలా..



గుండె కొట్టుకోవడం ఆగితే వెంటనే సీపీఆర్ చేసి కాపాడుకోవచ్చు. గుండెకు పంపింగ్ చేస్తూ అదే సమయంలో ఊపిరితిత్తులు ఒదిమితే ఆక్సిజన్ తీసుకునేలా చేయాలి. సీపీఆర్ చేస్తున్నప్పుడు రోగి నోటి ద్వారా గాలి అందించాలి. ఇలే చేస్తే గుండెపోటు వచ్చిన బాధితులను ఆదుకునేందుకు వీలుంటుంది. ఇటీవల నాలుగు జిల్లాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో దీనిపై అవగాహన కల్పిస్తున్నారు.

అందరికీ హాయ్..
నేను మీ గుండెను..


నేను లబ్‌డబ్ అనే వరకు నీ ఊపిరి నిలుస్తుంది. శరీరంలో కీలకంగా పని చేస్తూ నిన్ను నడిపించేది నేనే. నా స్వరం వందేళ్ల దాకా, మధ్యలోనే ఆగిపోవాలా అనేది.. నీ అలవాట్లపై ఆధారపడి ఉంది సుమా..! పొగ, మద్యం, కొవ్వు పదార్థాల వంటివి రుచించవు. అయినా వినకుండా కొందరు వాటినే ఇష్టంగా తీసుకుంటూ నన్ను బాధపెడుతున్నారు. నాలో నాలుగు గదులకు రక్తం, ఆక్సిజన్ అందక అలసిపోయి ఆగిపోతున్నా. ఆరోగ్యానికి హాని చేసే అలవాట్లను మార్చుకుంటే పదిలంగా ఉంటాను. నేడు గుండె దినోత్సవం సందర్భంగా నువ్వేమి చేయాలో చెప్ప డానికి వచ్చా..

–న్యూస్‌టుడే, వికారాబాద్ కలెక్టరేట్, సంగారెడ్డి అర్బన్, సిద్దిపేట,తాండూరు

జాప్యం చేయొద్దు..


నాలుగు జిల్లాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యవసరంలో గుండె జబ్బు కల్గిన వారికి ఉచితంగా ఈసీజీ, టూడీకో వంటి పరీక్షలు చేస్తారు. ప్రాణాపాయం నుంచి తప్పించేలా ఓ టీకాను (ఓ దశ వరకు) అందుబాటులోకి తీసుకొచ్చారు. నాలుగు గంటల్లోపు ఆస్పత్రికి తరలిస్తే టెనిక్టప్లెస్ 40ఎంజీ టీకా ఇస్తారు. గుండెలో ఉన్న గడ్డను టీకా కరిగించి ప్రాణాపాయం నుంచి తప్పిస్తుంది.

జాగ్రత్తలు తప్పనిసరి



ఒకప్పుడు 60 ఏళ్లకు పైబడిన వారు రక్తపోటు, మధుమేహం, గుండె వ్యాధులతో బాధపడేవారు. ఇప్పుడు 30 ఏళ్లకే వాటి బారినపడుతున్నారు. జీవనశైలిలో మార్పు, ఆహార అలవాట్లు ప్రభావం చూపుతున్నాయి. 6 నెలలకోసారి పరీక్షలు చేయించుకోవాలి. సమతుల ఆహారం తీసుకోవాలి. సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలి. – డా. అనిల్ కుమార్, కార్డియాలజిస్ట్, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి

ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాల్లో వివిధ వర్గాలకు చెందిన 200 మందితో 'న్యూస్‌టుడే' బృందం సర్వే నిర్వహించగా వెల్లడైన అంశాలు..



ధారూరు వద్ద తొలి ఆయిల్‌పామ్ కర్మాగారం



మాట్లాడుతున్న డీసీసీబీ ఉపాధ్యక్షులు రవీందర్‌గౌడ్

తాండూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో తొలి ఆయిల్ పామ్ కర్మాగారాన్ని ధారూరు వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యవసాయ సహకార సంఘాల ఉపాధ్యక్షులు రవీందర్‌గౌడ్ అన్నారు. తాండూరు మండలం ఐనెల్లి రైతు వేదికలో నందీశ్వర రైతు ఉత్పత్తిదారుల సంస్థ శనివారం నిర్వహించిన మహాసభ సమావేశంలో ఉపాధ్యక్షులు మాట్లాడారు. సంస్థ అధ్యక్షులు సంగెంకలాన్ నారాయణ్‌రెడ్డి మాట్లాడుతూ.. సేంద్రియ సాగుకు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ రుద్రమూర్తి, మండల వ్యవసాయ అధికారి కొమురయ్య, సంస్థ ప్రతినిధులు ప్రవీణ్‌రెడ్డి, బాలకృష్ణ, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 2,740 కేసుల పరిష్కారం



వికారాబాద్‌లో కేసులు రాజీ చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్‌రెడ్డి

వికారాబాద్, న్యూస్‌టుడే: ప్రజలు ఎలాంటి పట్టింపులకు పోకుండా క్షమాగుణాన్ని అలవర్చుకొని కేసులను రాజీ కుదుర్చుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్‌లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని న్యాయస్థానాల్లో కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య గొడవలు, రహదారి ప్రమాదాలు, ఆస్తి, భూ, ఇతర తగాదాలకు సంబంధించిన 2,740 కేసులను రాజీ కుదిర్చారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిషోర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి. బి.శీతల్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్‌పాల్గొన్నారు.

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలో కోర్టులో జరిగిన లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి నాగుల శిల్ప మాట్లాడుతూ ఇరువర్గాలు రాజీ పడితే ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. రాజీయే ఉత్తమ మార్గం అన్నారు. డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీనివాస్, భక్తకుమార్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

కొడంగల్, న్యూస్‌టుడే: కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బి. శ్రీరామ్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌తో సత్వర పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఖర్చులు కూడా పెద్దగా కావని తెలిపారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు బస్వరాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటయ్య, ఏవీ అనంద్, కరుణాకర్‌రెడ్డి, మురళీ నామాజీ, రవీంద్రనాయక్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాండూరు టౌన్: తాండూరులో న్యాయమూర్తి శివలీల ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు తదితరాలకు చెందిన సమస్యలకు పరిష్కార మార్గాలు చూపారు. ఏళ్లపాటు కోర్టుల చుట్టూ తిరగుండా లోక్ అదాలత్‌లో వెంటనే పరిష్కరించుకోవచ్చన్నారు.

నేవీ కేంద్రం వద్దంటూ 6న బతుకమ్మ

పూడూరు, న్యూస్‌టుడే: 'దామగుండం అటవీ పరిరక్షణ వేదిక ఐకాస' ఆధ్వర్యంలో శనివారం పూడూరు మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐకాస ఛైర్మన్ దేవనోనిగూడ వెంకటయ్య మాట్లాడుతూ నేవీ రాడార్ కేంద్రం ఏర్పాటుతోపర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో అక్టోబరు 6న ఐకాస ఆధ్వర్యంలో పూడూరులో 'బహుజన బతుకమ్మ ఆటాపాటా' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ● దామగుండం అడవులను కాపాడాలంటూ జనవిజ్ఞాన వేదిక హైదరాబాద్ కమిటీ, స్థానిక ఐకాస ఆధ్వర్యంలో శనివారం పూడూరు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఐకాస నాయకురాలు వై, గీత మాట్లాడుతూ ప్రాజెక్టును మరో ప్రాంతానికి మార్చాలని కోరారు.

పంట నష్టనివారణ చర్యలు చేపట్టండి

తాండూరుగ్రామీణ:ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు పంట పొలాల్లో నష్ట నివారణ చర్యలు చేపట్టాలని తాండూరు వ్యవసాయ పరిశోధనస్థానం శాస్త్రవేత్త రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎల్మకన్నె, బెల్కటూరు, గోపన్‌పల్లిలో వర్షానికి దెబ్బతిన్న కంది, పత్తి పంటను పరిశీలించి మాట్లాడారు.

OGA&ES COLLEGE OF EDUCATION (B.Ed.)-PARGI
(Sponsored & Managed jointly by Osmania Graduates' Association & Exhibition Society, Hyd.)
(Affiliated to Osmania University, Approved by NCTE & Recognized by Govt. of TS)
PARGI, Vikarabad (Dist.)-501501., Website: ogaandesprg.in

B.Ed. ADMISSION NOTIFICATION
B-Category Seats (Management Quota):2024-25

Applications are invited from qualified and eligible candidates for 25% seats in B-Category for admission in to 2 years B.Ed.,Course for the academic year 2024-25.

S.No.	Methodology Subject	25% B-Category Seats
1	Mathematics & Physical Sciences	08
2	Biological Sciences	05
3	Social Sciences, English & Oriental Languages	12
	Total seats:	25

Application form can be obtained from the college between **10.00 AM to 4.30 PM** and submit on or before **9.10.2024.**

Further details, you may Contact: 9440 929 663

Sd/- Dr.P.SUDHAKAR REDDY
Principal

Sd/- B.P.CHAKRAVARTHY
Hony. Secretary Cum Correspondent

నాగసముందర్ వాగుపై వంతెన నిర్మించాలి : సీపీఎం

యాలాల, న్యూస్‌టుడే: మండలంలోని నాగసముందర్ గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు వంతెన నిర్మాణం చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, బుగ్గప్ప, ఎంఎస్పీ జిల్లా నాయకులు మహేందర్ అన్నారు. శనివారం సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని నాగసముందర్ రైతులతో కలిసి పంట పొలాలకు వెళ్లే దారిని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం వస్తే నిత్యం దాదాపు 500 మంది రైతులు శివసాగర్ జలాశయం వెనుక జలలాను దాటి అవతలున్న పొలాలకు వెళాల్సి వస్తోందన్నారు.రైతులు నర్సిములు, నరేష్, రాములు, మల్లప్ప, పాండురంగారెడ్డి, వెంకటయ్య, మొగులయ్య ఉన్నారు.



అనంతగిరిని సందర్శించిన అటవీ శాఖాధికారులు

వనయోజనతో మరింత అభివృద్ధి

వికారాబాద్, వికారాబాద్ గ్రామీణ న్యూస్‌టుడే: అనంతగిరి ప్రాంతాన్ని వన యోజన కింద మరింత అభివృద్ధి చేయాలని అటవీశాఖ ముఖ్య కన్జర్వేటర్ ప్రిన్సిపల్ డాక్టర్ సువర్ణ తెలిపారు. శనివారం అనంతగిరి, కోట్‌పల్లి ప్రాజెక్టు, పరిగి ప్రాంతంలోని జాఫర్‌పల్లి అటవీశాఖ బ్లాక్‌ను సందర్శించి పరిశీలించి మాట్లాడారు. డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్, క్షేత్రాధికారులు శ్యామ్‌కుమార్, రాజేందర్, ప్రతిమ పాల్గొన్నారు.

నా పేరుందో.. లేదో!



పటేల్ చెరువు తండాలో సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితాను పంచాయతీ కార్యదర్శి అశోక్ శనివారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా జాబితాలో తమ పేరు 'ఉందా.. లేదా' అనుకుంటూ స్థానికులు జాబితాను చూస్తూ ఇలా కనిపించారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ అనంతరం కొత్త జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు. నమోదు చేసిన వివరాలను తండా ప్రజలు సరి చూసుకోవాలని సూచించారు. – న్యూస్‌టుడే, కుల్కచర్ల గ్రామీణ.

హామీల అమలుకు ప్రభుత్వం కృషి



మహిళలకు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్

దోమ,న్యూస్‌టుడే:ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం దోమ మండలం దిర్సంపల్లిలో మహాలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు ఎల్‌పీజీ సిలిండర్‌ను రూ.500లకే అందించడానికి సంబంధించిన పత్రాలను అందించి మాట్లాడారు. గడిసింగాపూర్-దోమ మండలం దాదాపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మించడానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలోఎంపీడీఓ మహేష్‌బాబు, ఎంపీఈఓ సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్ల గ్రామీణ: రుణమాఫీ వల్ల ఎంతో మంది రైతులకు మేలు జరిగిందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం సమావేశం పీఏసీఎస్ అధ్యక్షులు మొగులయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రుణమాఫీ పొందిన వారందరికీ బ్యాంకులద్వారా రుణాలను ఇప్పిస్తున్నామని అన్నారు. పథకాలను ఉపయోగించుకోవాలన్నారు.

వయో వృద్ధులను గౌరవిద్దాం



మాట్లాడుతున్న ఐసీడీఎస్ అధికారిణి మెహరున్నీసా


పరిగి, న్యూస్‌టుడే: సమాజంలో వయో వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి మెహరున్నిసా అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాల సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. చిన్నతనం నుంచే పిల్లలకు మానవతా విలువలను నేర్పాలని చెప్పారు. వయో వృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ 60ఏళ్ల పైబడిన వారిని పిల్లలు పోషించని పక్షంలో ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల, యాదమ్మ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్: అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, శిశు సంక్షేమశాఖ అధికారిణి కృష్ణవేణి, ఇతర జిల్లా అధికారులు గోడ పత్రికను శనివారం విడుదల చేశారు. పలు విధివిధానాలను పొందుపర్చారు.

పెట్రోల్ బంక్‌లో మోసంపై ఫిర్యాదు


వికారాబాద్:పెట్రోల్ బంక్‌లో మోసంపై బాధితులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన ప్రకారం.. పెద్దేముల్ మండలం కందనెల్లికి సందీప్‌రెడ్డి హైదరాబాద్‌కు కారులో వెళ్తూ వికారాబాద్ ఎన్నెపల్లి గేట్ వద్ద పెట్రోల్ బంక్‌లో రూ.1,500ల పెట్రోల్ పోయించుకున్నాడు. కొద్దిదూరం వెళ్లి ట్యాంక్‌లోని పెట్రోల్ పరిశీలించగా. కనీసం 6 లీటర్లు కూడా రాలేదని గ్రహించాడు. తిరిగి బంక్ దగ్గరకు వచ్చి నిర్వాహకులతో వాగ్వాదం చేశాడు. మిగతా వారు సైతం కొలత తీయగా తక్కువగా రావడాన్ని గమనించారు. దీనిపై ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు
శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు
ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు.
ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు
తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
జి.ఎస్.టి. 5% అదనం పూర్తి వివరాలకు:
9000766012

ప్రథమ వర్ధంతి



జననం
11-02-1954

మరణం
10-10-2023

కీ॥శే॥ ముదిరేశి వెంకటయ్య గారు
రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ - వికారాబాద్

దివికేగిన మా స్ఫూర్తి ప్రదాతకు ప్రథమ వర్ధంతి నివాళులు. అంకురిత దీక్షతో సామాన్యుడిగా జీవితం ప్రారంభించి మీరు భౌతికంగా మా మధ్య లేరనేది ఎల్లప్పుడూ మాకు మాటలకందని విషాదమే. మీ జీవితం మా అందరికీ స్ఫూర్తి మంత్రం శ్రమైక జీవన విధానం కొనసాగించిన మీరు నిత్య కృషీవలుడు ఉన్నతమైన వ్యక్తిత్వంతో మహోన్నతంగా జీవించి తరించిన మా మార్గదర్శి స్వర్గీయ ముదిరేశి వెంకటయ్య గారు పరమపదించి నేటికి సంవత్సరం గడుస్తున్న మీ జ్ఞాపకాలు అనునిత్యం మా మదిలో కదలాడుతూనే ఉన్నాయి. మీ దార్శనికత మీ స్ఫూర్తి మాకు అనుసరణీయం. మీకు ఇదే మా అక్షర అశ్రునివాళి.

భార్య: శ్రీమతి ముదిరేశి లక్ష్మిదేవి
కుమారుడు - కోడలు: ముదిరేశి రమేష్ కుమార్ - అశ్రిత
కూతుళ్ళు - అల్లుళ్ళు: సరళ - డా॥ చంద్రశేఖర్, M. గౌరిలత
మనుమడు: కరణ్, మనుమరాళ్ళు: M. అద్విక, అమితి
తమ్ముళ్ళు - మరదళ్ళు: M. వెంకట్రాములు - పద్మమ్మ
M. చెన్నయ్య PRTU తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు - శారద
M. శ్రీనివాసులు - స్వర్ణ, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు.

కార్యస్థలం: తేది: 29-09-2024 ఆదివారం రోజున మ॥ 12-30 ని॥లకు సత్యభారతి ఫంక్షన్‌హాల్ ఆలంపల్లిరోడ్, వికారాబాద్ నందు ప్రథమ వర్ధంతి జరుపబడును.
సెల్: 7993558604, 9963701708, 9963439199

(c) eenadu

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి



రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.



RAMOJI FILM CITY



సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందతీరాలకు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహారాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.

రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఎం.ఎ.కరీం

పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించండి

పరిగి, న్యూస్‌టుడే: పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ సైకలాజిస్టు డాక్టర్ ఎం.ఎ.కరీం అన్నారు. శనివారం పరిగిలో మైండ్ పవర్‌పై 'విద్యార్థులు- మానసిక సమస్యలు' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలను ర్యాంకుల కోసం ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. పిల్లల స్థాయిని గమనించాలని సూచించారు. విద్యార్థులకు శారీరక శ్రమ అందించే ఆటపాటలు నేర్పించాలని, అప్పుడే పోన్లకు దూరంగా ఉంటారని తెలిపారు. అనంతరం జ్ఞాపక పోటీ పరీక్షల్లో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. మెజీషియన్ రామకృష్ణ ప్రదర్శించిన మ్యాజిక్ షో ఆకట్టుకుంది.

పౌష్టికాహారం అందించేలా చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, చిన్నకోడూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు పౌష్టికాహారం అందించేలా సభ్యులు, అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శనివారం సిద్దిపేట కలెక్టరేట్‌లో జాతీయ ఆహార భద్రత చట్టం-2013 జిల్లాలో అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు ఆహారభద్రత కార్డుల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన బియ్యం అందించాలన్నారు. రక్తం తక్కువగా ఉన్న పిల్లలను బలవర్ధకమైన ఆహారం అందించాలన్నారు. కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ.. బడుల్లో మెనూ ప్రకారం ఆహారం అందించేలా పర్యవేక్షిస్తామన్నారు. అంతకు ముందు సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి కస్తూర్బా, సాంఘిక సంక్షేమ గురుకులం, చిన్నకోడూరు ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్డీవో జయదేవ్ ఆర్య, డీఎస్‌వో తనూజ, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో యాదవరెడ్డి, చిన్నకోడూరు సీడీపీవో శారద తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు షురూ

వరంగల్ క్రీడావిభాగం: హైదరాబాద్ క్రికెట్ సంఘం(హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రస్థాయి పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. వరంగల్ శివారులోని మొగిలిచర్ల మైదానంలో అండర్-19 క్రికెట్ పోటీలను కుడా (కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ) ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. పూల్ 'ఏ'లో వరంగల్, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్, పూల్ 'బీ'లో ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల జట్లు ఆడుతున్నాయి. ఈ నెల 30 వరకు పూల్ ఏ, అక్టోబరు 1 నుంచి 3 వరకు పూల్ బీ జట్లు లీగ్, నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఆడనున్నాయి. అక్టోబరు 4, 5 తేదీల్లో సెమీస్, ఫైనల్స్ ఉంటాయి. ● కోమటిపల్లి క్రికెట్ మైదానంలో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన మెదక్ జట్టు 21.2 ఓవర్లలో 53 పరుగులకు ఆలౌట్ అయింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నల్గొండ జట్టు 13.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 55 పరుగులతో గెలిచింది.

ఆహార జాగ్రత్తలతో గుండె పదిలం: ఎస్పీ



బెలూన్లను వదులుతున్న ఎస్పీ రూపేష్

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: ఆహార జాగ్రత్తలు, వ్యాయామంతో గుండె పదిలంగా ఉంటుందని ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. అధిక కొవ్వు పదార్థాలు, బయటి చిరుతిళ్లకు దూరంగా ఉండాలని సూచించారు. సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. డీఎస్పీ సత్యయ్యగౌడ్, ఏఆర్ డీఎస్పీ నరేందర్, పట్టణ గ్రామీణ సీఐలు భాస్కర్, బాలాజీ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ శ్రీధర్, శైలజ, ఆర్టీసీ డిపో మేనేజర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని సందడి..

మెతుకుసీమ మణిహారం.. మంజీరా నాదం

న్యూస్‌టుడే, సిద్దిపేట

మంజీర నది పరవళ్లలో పులకించిన పుడమి తల్లిలో పురుడుపోసుకున్న సాహిత్య, సాంస్కృతిక చేతనమే మంజీర రచయితల సంఘం (మరసం). ఉమ్మడి మెదక్ జిల్లాలో 1986' జులై 20న ఆవిర్భవించింది. నదీ ప్రవాహం మాదిరి ప్రజా జీవితంతో మమేకమైన ఈ సాహితీవృక్షం 38వ పండగకు సిద్ధమైంది. సాంఘిక సమకాలీన అంశాలకు దర్పణం పట్టి.. ప్రగతిశీల సాహిత్యాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా మెతుకు సీమను మురిపించిన ఈ సంఘం సిద్దిపేటలో ఆదివారం వార్షికోత్సవం జరుపుకోనున్న వేళ కథనం.



ర్యాలీలో సంఘం సభ్యులు



ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన్న కాళోజీ

ఉమ్మడి జిల్లాలో ఏకైక నది మంజీర. ప్రవహించే నది నాగరికతకు దర్పణం. ఈ స్ఫూర్తితో మరసం పేరు ఖరారు చేశారు. నది మాదిరి సాహిత్యం పరవళ్లు తొక్కించేలా కవులు, రచయితలు కృషి చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన 50 మంది కవులు, రచయితలు ఇందులో సభ్యులుగా ఉన్నారు. కష్టజీవికి ఇరువైపులా ఉన్నవాడే కవి అనేది మహాకవి శ్రీశ్రీ మాట. వారి స్ఫూర్తిగా మరసం మెతుకుసీమలో అంతర్భాగమైంది. ఇందులో యువ కవులను భాగస్వామ్యం చేస్తున్నారు.



కవితాసంపుటి ఆవిష్కరణలో సినారె

నెలకోసారి సమావేశం

ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు డా. నందిని సిధారెడ్డి సంస్థకు రూపకల్పన చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడిగా వ్యవహరించారు. మరసం 60 వరకు పుస్తకాలు వెలువరించింది. కవితలు, కథలు, పాటలు, వ్యాసాల సంకలనాలు, సంపుటిలుగా పుస్తకాలు వెలువరించడంతో పాటు కవులతో ముఖాముఖి వంటి వాటితో ప్రత్యేకత చాటుతున్నారు. సమాజ క్షేమాన్ని కాంక్షిస్తూ గొల్లసుద్దులు, వీధి నాటకాలు, ఇతర రూపాల్లో ప్రదర్శించారు. స్థానిక భాషను కవిత్వం, పాటలు, నాటకం, కథల ప్రక్రియల్లో నిక్షిప్తం చేస్తున్నారు. నెలకోమారు సమావేశం నిర్వహిస్తూ చైతన్య గళాన్ని వినిపిస్తున్నారు.

చైతన్య కార్యక్రమాలు..

● వివాహ వ్యవస్థలో మార్పు తేవాలని వరకట్న రహిత వివాహాలు చేపట్టారు. సభావివాహాలు జరిపించారు. ● తెలంగాణ భాష, యాసకు పెద్దపీట వేస్తున్నారు. నందిని సిధారెడ్డి రచించిన నాగేటి సాళ్లల్లో నా తెలంగాణ.. పాట. కవి గాయకుడు దేశపతి శ్రీనివాస్ రాసిన పాటలు ప్రజల మనసును దోచాయి. ● సిద్దిపేటలో నిర్వహించిన తెలంగాణ చైతన్య వేదిక ఆవిర్భావ సభలు ఉద్యమానికి ఊపు తెచ్చాయి. ● సాహిత్యంలో ప్రతిభావంతులకు పురస్కారాలు అందిస్తున్నారు. ● వరకట్నం, మద్యపాన వ్యతిరేక ప్రదర్శనలు సహా రైతుల ఆత్మహత్యల నివారణ ర్యాలీలు నిర్వహించారు. ● పదేళ్ల మహాసభల సమయంలో ప్రత్యేక సంచికను రూపొందించారు. మంజీర పేరిట త్రైమాసిక సాహిత్య సంచిక వెలువరించారు.

నిత్య నూతనంగా..

తెలంగాణ అస్తిత్వ మాండలిక సాహిత్యంలో ప్రవేశపెడుతున్నారు. జనరంజకమైన భాషను వచనంలో వ్యక్తీకరించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. కొవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో మంజీర రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో కార్యక్రమాలు చేపట్టారు. 2019 అక్టోబరు 7న 'మరసం మంజీర' పేరిట యూట్యూబ్ ఛానెల్‌ను ఆరంభించారు. ప్రసంగాలు, కవి సమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు అప్‌లోడ్ చేస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విటర్ ఖాతాలూ ఉన్నాయి.

జీవద్భాషను వ్యక్తీకరించి..

ప్రస్తుతం సంఘ అధ్యక్షుడిగా కె. రంగాచారి, ప్రధాన కార్యదర్శిగా డా. సిద్ధెంకి యాదగిరి, సభ్యులు, ప్రముఖ కవులు, సాహితీవేత్తలు డా. నందిని సిధారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, కె. అంజయ్య, కందుకూరి శ్రీరాములు, అలాజీపూర్ కిషన్, తైదల అంజయ్య, రాజిరెడ్డి, పొన్నాల బాలయ్య, గంభీరావుపేట యాదగిరి తదితరులు సంఘ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ ప్రాంత భాషను సాహిత్యంలో జొప్పించి.. జీవద్భాషను వ్యక్తీకరిస్తున్నారు. తెలంగాణ పలుకుబడుల భాషను రచనల్లో ప్రస్ఫుటిస్తున్నారు.

నిరంతర కార్యాచరణతో..:

మరసం ఉమ్మడి జిల్లా వేదికగా ఆవిర్భవించిన తెలుగు రాష్ట్రాల్లో పేరెన్నికగన్న సాహితీ సంస్థగా ఎదిగింది. నిరంతర కార్యాచరణతో సాధ్యమైంది. ప్రజా సమస్యలే ఎజెండాగా సాహిత్యాన్ని సృష్టించడం ప్రత్యేకం. మరసం ప్రేరణతో చాలా మంది కవులు వచన కవిత్వంలో పుస్తకాలు వెలువరించారు. సామాజిక మార్పు కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించింది. నేటి సభకు సాహితీప్రియులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి.

కె.రంగాచారి, మరసం అధ్యక్షుడు

రైతును బలిగొన్న విద్యుత్తు తీగ



యాదగిరి

దుబ్బాక, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఎనగుర్తిలో చోటుచేసుకుంది. భూంపల్లి ఎస్సై వి.హరీశ్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన కమటం యాదగిరి (42) వ్యవసాయం చేస్తూ భార్యా పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం ఉదయం ఊరి శివారులో ఉన్న పొలంలో బోరు మోటారు మరమ్మతులు చేయడానికి ఇంట్లో చెప్పి వెళ్లాడు. ఈ క్రమంలోనే పొలం సమీపంలో ఉన్న నియంత్రిక వద్ద విద్యుత్తు సరఫరా నిలిపివేసే క్రమంలో జంపర్ రాడ్ పట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. యాదగిరి తిరిగి రాకపోయే సరికి ఆయన తండ్రి లక్ష్మీనారాయణ పొలానికి వెళ్లగా నియంత్రిక వద్ద విగత జీవిగా పడి ఉండటాన్ని చూసి బోరున విలపించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

తూప్రాన్, న్యూస్‌టుడే: తూప్రాన్‌లోని ఓ మద్యం దుకాణం సమీపంలో వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపిన వివరాలు.. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌కు చెందిన అంసానిపల్లి శ్రీనివాస రెడ్డి(50) కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. పట్టణంలోని పెట్రోల్ బంకు వద్ద ఉన్న లిక్కర్ మార్ట్ సమీపంలో శుక్రవారం రాత్రి అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కొడుకు వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చికెన్ ధరలు			
ఫాంరేటు	125–00	డ్రెస్డ్	213–00
రిటైల్	147–00	స్కిన్‌లెస్	243–00

హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు



గౌతోజీగూడలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బక్కి వెంకటయ్య

మనోహరాబాద్, న్యూస్‌టుడే: అందరికీ సమాన హక్కులు ఉన్నాయని, వాటికి ఎవరైనా భంగం కలిగిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. మనోహరాబాద్ మండలం గౌతోజీగూడలో ఈ నెల 10న డప్పు కొట్టలేదని ఓ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేయగా, 31 మందిపై అట్రాసిటీ కేసు నమోదైన విషయం విదితమే. ఈ మేరకు శనివారం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించి విచారణ చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన చంద్రం, అర్జున్‌లు డప్పు కొట్టలేదని బహిష్కరించడం దారుణమన్నారు. గ్రామస్థులంతా కలిసి ఉండాల్సింది పోయి ఇలాంటి దారుణ ఘటనలకు పాల్పడటం ఏంటని ప్రశ్నించారు. బాధ్యులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చాలని డీఎస్పీ వెంకట్‌రెడ్డిని ఆదేశించారు. గ్రామంలో ప్రశాంత వాతావరణానికి పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును ఆదేశించారు. బాధిత కుటుంబీకులు మాకు రక్షణ కల్పించాలని కోరారు. తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రాంబాబు, శంకర్, ప్రవీణ్, తహసీల్దారు చంద్రశేఖర్, సీఐ రంగకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్ఐ సుభాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని చిన్నారి లభ్యం



చేగుంట, న్యూస్‌టుడే: చేగుంట మండలం వడియారం రైల్వేస్టేషన్‌లో రెండేళ్ల వయసున్న గుర్తుతెలియని చిన్నారి దొరికినట్లు ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు. ఈనెల 26న ఉదయం చిన్నారి రైల్వేస్టేషన్‌లో ఏడుస్తుండగా ప్రయాణికులు గమనించి స్టేషన్‌మాస్టర్‌కు చెప్పినట్లు తెలిపారు. స్టేషన్‌మాస్టర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చిన్నారిని తీసుకొని స్టేషన్‌కు వచ్చినట్లు చెప్పారు. రెండు రోజుల పాటు చూసినా ఎవరూ రాకపోవటంతో మెదక్ జిల్లా బాలల సంరక్షణ అధికారికి అప్పగించినట్లు తెలిపారు. చిన్నారికి సంబంధించిన వారు ఉంటే చేగుంట పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

భార్యపై భర్త కత్తితో దాడి

కొడంగల్: భార్యపై భర్త కత్తితో దాడి చేసిన ఘటన వికారాబాద్ జిల్లా రుద్రారంలో చోటు చేసుకుంది. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన విజయలక్ష్మి, శాంతప్ప దంపతులు. వారి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి జరిగిన గొడవలో శాంతయ్య భార్య విజయలక్ష్మిపై కత్తితో దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. శనివారం కేసు నమోదు చేసి భర్తను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వివరించారు.

ఏటీఎం కార్డు అపహరించి డబ్బు డ్రా

రామాయంపేట: ఓ వ్యక్తికి మాయమాటలు చెప్పి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎం కార్డు అపహరించి.. నగదు విత్‌డ్రా చేసిన ఘటన రామాయంపేటలో శనివారం వెలుగు చూసింది. ఎస్సై బాలరాజు తెలిపిన వివరాలు.. మండలంలోని కాట్రియాలకు చెందిన రాజయ్య రామాయంపేట ఎస్‌బీఐ ఏటీఎంలో డబ్బు తీసుకునేందుకు ఈనెల 25న వచ్చాడు. అప్పుడే ఏటీఎంలోకి వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు రాజయ్యను మాటల్లో పెట్టి ఆయన కార్డు తీసుకొని వేరేది ఇచ్చారు. డబ్బు రాకపోవడంతో రాజయ్య ఇంటికి వెళ్లిపోయాడు. రాత్రి రెండు విడతలుగా రూ.71వేలు డ్రా అయినట్లు ఆయనకు సమాచారం వచ్చింది. రాజయ్య ఫిర్యాదుతో కేసు నమోదైంది.

క్రీడలతో మానసికోల్లాసం

● రాజన్న సర్కిల్ సీసీఎఫ్ శరవణన్




వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సీసీఎఫ్ శరవణన్ తదితరులు

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: క్రీడలు మానసికోల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదం చేస్తాయని రాజన్న సర్కిల్ అటవీశాఖ ముఖ్య అధికారి శరవణన్ పేర్కొన్నారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో రాజన్నసర్కిల్ రెండవ జోనల్ క్రీడోత్సవాలు శనివారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాజ్యోతి వెలిగించారు. అనంతరం మాట్లాడుతూ.. ముఖ్యంగా ఒత్తిడిలో ఉద్యోగాలు చేసే వారికి క్రీడలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. సిద్దిపేట, మెదక్, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, కామారెడ్డి జిల్లాలకు చెందిన సుమారు 200 వందల మంది ఉద్యోగులు క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. మొదటిరోజు వాలీబాల్, కబడ్డీ, షటిల్స్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. పీఈటీలు రామేశ్వర్‌రెడ్డి, సుజాత, వెంకటస్వామి గౌడ్, ఉప్పలయ్య, కనకారెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజ్‌మోహన్‌గౌడ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆయా జిల్లాల అటవీశాఖ అధికారులు శ్రీనివాస్, బాలమణి, నిఖిత, జోజి, ఇక్రమొద్దీన్, సందీప్‌కుమార్, పద్మారెడ్డి, పద్మ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదం అందిస్తూ.. సేదతీరుస్తూ..

ఆ అతిథిగృహం లోపలికి అడుగుపెట్టగానే ఏపుగా పెరిగిన వృక్షాలు స్వాగతం పలుకుతాయి. పచ్చదనం కనువిందు చేస్తుంది. జహీరాబాద్‌లో 65వ నంబరు జాతీయ రహదారికి పక్కన దశబ్దాల క్రితం నిర్మించిన ర.భ. అతిథిగృహం విశేషాలివి. మూడు దశాబ్దాల కిందట నిర్మించింది కాగా, విశాలమైన ఆవరణలో మొక్కలు నాటగా అవిప్పుడు పెరిగి వృక్షాలుగా మారాయి. అధికారులు వాటి చుట్టూ కూర్చునేందుకు వీలుగా అరుగులు మాదిరిగా నిర్మించారు. దీనికి సమీపంలో పోలీసుస్టేషన్, బస్టాండు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఉన్నాయి. వివిధ పనుల నిమిత్తం ఆయా చోట్లకు వస్తున్న వారితో పాటు పట్టణవాసులు ఈ చెట్ల కిందే సేద తీరుతుంటారు.

- న్యూస్‌టుడే, జహీరాబాద్



మైనం చుక్క.. ఎంచక్కా

న్యూస్‌టుడే, జిన్నారం: బాతిక్.. ఇండోనేషియా, శ్రీలంక, మలేసియాలో పేరున్న కళ. దీన్ని మైనం చుక్కగా పేర్కొంటారు. పగుళ్లగా కళా రూపం ఉండి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ కళ కోల్‌కతాకు తొలిసారిగా రాగా రాష్ట్రానికి చెందిన కాపు రాజయ్య, యాసాల బాలయ్య వంటి వారు నేర్చుకున్నారు. బాలయ్య బాతిక్ కళానైపుణ్యంతో బాతిక్ బాలయ్య, బాతిక్ పికాసోగా పేరుగాంచారు. ఆయన కుమారుడు యాసాల ప్రకాశ్ ప్రస్తుతం ఇదే తరహాలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ కాపాడుతుండటం విశేషం.

సంగారెడ్డి జిల్లా జిన్నారం గిరిజన గురుకుల ఉపాధ్యాయుడైన ప్రకాశ్.. బోధనతో పాటు తాను గీసిన చిత్రాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయి వేదికలపై ప్రదర్శిస్తున్నారు. రాష్ట్రంలో ఒకే ఒక్క బాతిక్ కళాకారుడిగా గుర్తింపు పొందారు. ప్రకాశ్ బాతిక్ చిత్రాలకు మంచి గుర్తింపు ఉంది.



మాజీ గవర్నర్ తమిళిసైకి వస్త్రంపై చిత్రాన్ని చూపుతూ..

ప్రభుత్వ కార్యక్రమాలకు, విదేశీ ప్రతినిధులు వచ్చినప్పుడు ఈయన చిత్రాలను జ్ఞాపికలుగా ఇస్తున్నారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనలో అదానీ గ్రూప్ ఛైర్మన్‌కు ఇచ్చిన జ్ఞాపిక ప్రకాశ్‌దే కావడం విశేషం. మాజీ సీఎం కేసీఆర్ సైతం మెచ్చుకున్నారు.

సంప్రదాయ రూపాలు..

బతుకమ్మ, బోనాలు, కొమ్ముకోయ, గుస్సాడి, పేరిణి నృత్యం, ఖవ్వాలి వంటి వాటికి తన చిత్రాల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తారు. అదే సమయంలో యువతను ఆకట్టుకునేలా నేటి ఫ్యాషన్‌కు తగ్గట్టుగా కొన్ని కళారూపాలు తయారు చేస్తున్నారు. ప్రకాశ్ సతీమణి మమత బోరబండలో పలువురు మహిళలతో కలిసి యూనిట్ నిర్వహిస్తున్నారు. దీనిద్వారా గోల్కొండ హ్యాండీ క్రాఫ్ట్స్ ఎంపోరియమ్, ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షికి పంపిస్తున్నారు.

ఇలా చేస్తారు..

తెల్ల, పసుపు పచ్చ మైనం కలిపితే ఓ ద్రావణం వస్తుంది. దీన్ని ప్రత్యేక బాతిక్ కలంతో కాటన్ వస్త్రంపై డిజైన్ వేస్తారు. అది ఎప్పటికీ చెరిగిపోదు. ఒక వస్త్రాన్ని ఒక్కసారి మాత్రమే వినియోగిస్తారు. 'ఇప్పటివరకు వేలాది కళా రూపాలు వేయగా.. కొన్నింటిని ప్రభుత్వం విదేశీయులకు జ్ఞాపికలుగా ఇవ్వడం సంతోషంగా ఉందని, ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుందని, నేటి యువత కళను నేర్చుకునేందుకు ముందుకు రావాల'ని కోరుతున్నారు ప్రకాశ్.



బాతిక్ కళారూపం

దృష్టిసారిస్తే.. లాభాల పయనం



నిరుపయోగంగా పరికరాలు

న్యూస్‌టుడే, పరిగి, మోమిన్‌పేట: పొదుపు సంఘం సభ్యులకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం పలు రకాలుగా కృషి చేస్తోంది. ఇందుకు వివిధ పథకాలను అమలు చేస్తోంది. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలంలో నాలుగేళ్ల క్రితం సన్న, చిన్నకారు మహిళా సభ్యులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో అనంతగిరి రైతు ఉత్పత్తిదారుల కేంద్రాన్ని నెలకొల్పారు. మండలంలో 921 సంఘాలు ఉండగా, 9217 మంది సభ్యులుగా ఉన్నారు. వీటిలో అనంతగిరి రైతు ఉత్పత్తిదారుల కేంద్రంలో 91 సంఘాలకు చెందిన 1347 మంది సభ్యులుగా చేరారు. ప్రారంభించిన సమయంలో సభ్యులతో ప్రయోగాత్మకంగా పరిసర గ్రామాల్లో పండించిన కూరగాయలను కొనుగోలు చేశారు. ఒప్పందం కుదుర్చుకున్న బెనెషా కంపెనీకి విక్రయించారు. మొత్తం 1182.25 మెట్రిక్ టన్నుల అమ్మకంతో రూ. లక్షల్లో ఆదాయం వచ్చింది. దీంతో సంఘాల బలోపేతానికి మార్గం ఏర్పడింది.

రవాణా ఛార్జీలతో..

కేంద్రం ఏర్పాటు మండలంలో కూరగాయల సాగు విస్తీర్ణమూ పెరిగింది. రెండేళ్ల పాటు లాభాలు ఆర్జించగా, ఆ తర్వాత రవాణా ఛార్జీల భారంతో విక్రయాలు తగ్గాయి. మరోవైపు సదరు కంపెనీ నిర్వాహకులు బహిరంగ మార్కెట్ ధరకు కొనకపోవడం, అధికారుల నిర్లక్ష్యంతో నష్టాలే మిగిలాయి. కంపెనీ వారు సకాలంలో డబ్బు చెల్లించకపోవడంతో విక్రయాలకు ప్రధాన అవరోధంగా మారింది. ప్రస్తుతం నిరుపయోగంగా మారింది.



అనంతగిరి రైతు ఉత్పత్తిదారుల కేంద్రం

ఆశించిన ధర రాక..: శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్

బహిరంగ విపణి ధర లభించక కూరగాయల విక్రయానికి రైతులు ముందుకు రాలేదు. దీంతో ఏడాదిన్నరగా కార్యకలాపాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం కందులు, మినుములు, పెసర, మొక్కజొన్న కొనుగోళ్లకు కార్యాచరణ రూపొందించాం. 458 క్వింటాళ్ల కందులు కొనుగోలు చేసి నాఫెడ్‌కు విక్రయించాం. తద్వారా రూ.3.4లక్షల లాభం చేకూరింది.

(c) eenadu

నేడు విద్యుత్తుకు అంతరాయం

కొడంగల్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్తుశాఖ డీఈ బాల ప్రసాద్ తెలిపారు. తాత్కాలిక మరమ్మతుల కారణంగా అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ఓటరుగా నమోదుకు అవకాశాలు

కొడంగల్, న్యూస్‌టుడే: ఓటరుగా నమోదుకు ప్రతి ఏడాది నాలుగు సార్లు అవకాశం ఉంటుందని తహసీల్దార్ బి.విజయకుమార్ అన్నారు. జాబితాలో సవరణ చేసుకోవడంతో పాటు కొత్తగా నమోదు చేసుకొనేందుకు 1 జనవరి, 1 ఏప్రిల్, 1 జులై, 1 అక్టోబర్ తేదీల్లో అవకాశం ఉంటుందన్నారు.

తుది జాబితా విడుదల

పెద్దేముల్: ఓటరు తుది జాబితాను ఎంపీడీవో జర్నప్ప, ఎంపీవో రతన్‌సింగ్ శనివారం మండల కార్యాలయంలో ప్రదర్శించారు. మండలంలో మొత్తం 38 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 19,376 మంది స్త్రీలు, 20,407 మంది పురుషులతో కలిపి మొత్తం ఓటర్లు 39,783 మంది ఉన్నారు.

తాండూరు గ్రామీణ: తాండూరు మండలంలోని 33 పంచాయతీ కార్యాలయాల్లో 292 వార్డుల్లోని ఓటర్ల వివరాలను శనివారం పంచాయతీ కార్యదర్శుల ద్వారా ప్రదర్శించినట్లు ఎంపీడీవో విశ్వప్రసాద్ వెల్లడించారు. కరణ్‌కోట పంచాయతీ కార్యాలయంలో పద్నాలుగు వార్డుల్లోని 8 వేలమంది ఓటర్ల వివరాల జాబితాను అతికించినట్లు ఎంపీవో ఆనంద్ రావు తెలిపారు.

యాలాల: యాలాల మండలంలోని 39 గ్రామ పంచాయతీల ఓటర్ల తుది జాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీఓ పుష్పలీల తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సిబ్బంది జాని, సాయి పాల్గొన్నారు.

మా వారసులకూ ఉద్యోగాలు ఇవ్వండి

కొడంగల్, న్యూస్‌టుడే: తహసీల్దార్ కార్యాలయంలో జీవితకాలం వీఆర్ఏగా ఉద్యోగాలు చేసి చివరి 21 రోజులకు పదోన్నతి ఇచ్చి పంపినందుకు వారసులకు ఉద్యోగాలు రావడంలేదని విశ్రాంత వీఆర్ఏలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం కొడంగల్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బి.విజయకుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు.

ఉల్లిసాగుకు ఊతమేదీ!

● అనుకూల నేలలున్నా ముందుకురాని రైతన్న
● ప్రతిఏటా తగ్గుతున్న విస్తీర్ణం



సాగులో ఉన్న ఉల్లి పంట

న్యూస్‌టుడే, పూడూరు:

ఉల్లి ధరలు పెరుగుతున్నాయి. సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు భారంగా మారుతున్నాయి. బోరు, బావులు, ఒకటి రెండు సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నా.. పంట సాగుకు రైతులు ఇష్టపడటం లేదు. ఒక పక్క ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించడం, ఈ ప్రాంతంలో వర్షాలకు కొంత పంట దెబ్బతినటంతో దిగుబడులు తగ్గాయి. తాండూరు, పరిగి, కొడంగల్ వికారాబాద్ నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో ఉల్లిసాగు ప్రస్తుతం 1,800 ఎకరాల్లో సాగవుతున్నట్లు ఉద్యాన అధికారులు తెలిపారు. వాస్తవంగా రెండు, మూడేళ్ల కిందట జిల్లా వ్యాప్తంగా 3 వేల ఎకరాలకు తగ్గకుండా సాగేచేయడం గమనార్హం.

డిమాండ్‌కు తగిన పంట లేక

నీటి వనరులు, వర్షాధారంపై పండించే ఉల్లి నాలుగు నెలల కాల పరిమితిలో పంట వస్తుంది. ఎకరం సాగుకు విత్తనాలు, మందులు, ఎరువులు ఇతర సంరక్షణ కోసం పెట్టుబడులు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చవుతుంది. పంట ఆశాజనకంగా వస్తే 80 నుంచి 100 క్వింటాళ్ల దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన అధికారులు చెబుతున్నారు. ధరలు అనుకూలిస్తే ఖర్చులు పోను రూ.60 వేల నుంచి రూ.ఒక లక్ష వరకు ఆదాయం పొందవచ్చు. మార్కెట్లో ధరలు లేని సమయంలో పంట నిల్వ ఉంచేందుకు ఇక్కడ శీతల గిడ్డంగులు లేవు. మార్కెట్లో, చిల్లర దుకాణాల్లో కిలో ఉల్లిగడ్డ ప్రస్తుతం రూ.60 నుంచి రూ.70 వరకు పలుకుతోంది మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో వినియోగానికి అనుగుణంగా పంట దిగుబడులు లేకపోవడంతో ధరలపై ప్రభావం చూపుతోంది. దీంతో కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులకు లాభాలు వస్తున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి హైదరాబాద్ లోని ప్రధాన మార్కెట్లకు దిగుమతులు చేసుకుంటున్నారు. అక్కడి నుంచి జిల్లాలోని తాండూరు వికారాబాద్, పరిగి, మన్నెగూడ, మోమిన్‌పేట మార్కెట్లు, సంతల్లో అమ్మేందుకు ప్రత్యేక వాహనాల ద్వారా వ్యాపారులు తెచ్చుకుంటున్నారు. రవాణా ఛార్జీలు ఇతర ఖర్చులు పెరుగుతుండటంతో వ్యాపారులు ఎక్కువ ధరలకు అమ్మకం చేస్తున్నారు.

రైతులు ముందుకు రావటం లేదు

అనుకూలమైన పొలాలు ఉన్నప్పటికీ రైతులు ఉల్లి పంట సాగు చేపట్టేందుకు ముందుకు రావటం లేదు. దీంతో డిమాండ్ పెరగటంతో అందుకు పంట దిగుబడులు వస్తేనే ధరలు సామాన్యులకు అందుబాటులో ఉంటాయి. వినియోగం పెరగటంతో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మన ప్రాంతంలో సాగు పెరిగితే ఇతర ప్రాంతాల నుంచి తెప్పించుకునే అవసరం ఉండదు. రైతులు ముందుకు వస్తే ప్రోత్సాహం అందిస్తాం.

వైజయంతి, ఉద్యానాధికారిణి, పూడూరు

పంట నిల్వకు ఇబ్బంది

బోరువద్ద నాలుగు ఎకరాలు ఉంది. టమాటా, వంకాయ, క్యారెట్ తదితర కూరగాయ పంటలు సాగుచేస్తున్నాం. ధరలు కలిసి రాకపోవటంతో ఏటా నష్టాలు వస్తున్నాయి. ఉల్లి సాగు చేయాలని ఉన్నా.. అధికారులు తగిన సూచనలు ఇవ్వటం లేదు. ధరలు లేని సమయంలో కొన్నాళ్ల పాటు నిల్వ చేసుకునేందుకు ఇక్కడ శీతల గిడ్డంగులు అందుబాటులో లేవు, అధికారుల నుంచి తగిన ప్రోత్సాహం అందిస్తే సాగు చేపడతాం.

జంగయ్య, రైతు, అంగడిచిట్టంపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా
వికారాబాద్‌టౌన్: 80742 74587
తాండూరు టౌన్: 80085 73260
పరిగి : 80085 73272
కొడంగల్: 94403 34770
(10 AM TO 1 PM)

సెర్ప్ సేవలను సమర్థవంతంగా అమలు చేయండి

పూడూరు, న్యూస్‌టుడే: సెర్ప్ ద్వారా అందిస్తున్న సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని అదనపు డీఆర్‌డీవో సరోజ అన్నారు. పూడూరు మండల మహిళా సమాఖ్య భవనంలో శనివారం సీసీ, వీవోఏలతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో మహిళా సంఘాల పనితీరు మెరుగు పర్చుకునే విధంగా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో డీపీఎంలు నర్సింలు, వీరయ్య, ఏపీఎం బందయ్య ఉన్నారు.

గుర్రం జాషువా గొప్ప సంఘసంస్కర్త

యాలాల: కవి గుర్రం జాషువా గొప్ప సంఘసంస్కర్తని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య అన్నారు. జాషువా జయంతిని పురస్కరించుకొని యాలాల మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్నతనంలోనే సమాజంలో అంటరానితనంపై అలుపెరుగని పోరాటాన్ని చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదప్ప, నర్సింలు, కిష్టప్ప పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

పెద్దేముల్, న్యూస్‌టుడే: మొబైల్ ఫోన్లో వచ్చే వివిధ రకాల యాప్‌లను నమ్మి మోసపోవద్దని ఏఎస్ఐ బక్కన్న అన్నారు. శనివారం మండల కేంద్రం పెద్దేముల్‌లో సైబర్ నేరాలపై యువకులకు అవగాహన కల్పించారు.

గ్రంథాలయ ఛైర్మన్‌కు సన్మానం



రాజేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న 'కడా' ప్రత్యేక అధికారి వెంకటే్ రెడ్డి

కొడంగల్: జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా బొంరాస్‌పేట మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రాజేశ్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కొడంగల్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి సమక్షంలో 'కడా' ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. నందారం ప్రశాంత్, నర్సింలుగౌడు, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పట్లూరు ఘటనతో కాంగ్రెస్‌కు సంబంధంలేదు'

మర్పల్లి: పట్లూరు ఘటనతో కాంగ్రెస్‌కు సంబంధం లేదని, భారాస నాయకులు స్పీకర్‌ను విమర్శించడంతోనే నేతలు స్పందించారని ఆ పార్టీ నియోజకవర్గ డీ-బ్లాక్, మండల పార్టీ అధ్యక్షులు సురేష్ అన్నారు..

క్షమాపణ మంత్ర జపం



వినాయక దేవాలయంలో పఠనం చేస్తున్న భక్తులు

తాండూరు టౌన్, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యితో అపవిత్రం చేశారని అందుకు తాండూరు పట్టణంలోని దేవాలయాల్లో క్షమాపణ మంత్ర పఠనం చేశారు. హిందు ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్, తెలంగాణ సాధు పరిషత్, గీతా సత్సంగ్ సేవా సమితి, హిందు వాహిణి, హైందవ అనుబంధ సంస్థలు, కుల సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

30న శాంతి ర్యాలీ

వికారాబాద్‌టౌన్: తిరుపతి లడ్డు కల్తీ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి తూర్పు శ్రీలతారెడ్డి శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆందోళనలో భాగంగా జిల్లా కేంద్రంలో ఈనెల 30న శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

పల్లెల్లోనూ లాజిస్టిక్ సేవలు

పరిగి, న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాలతో పాటు పల్లెల్లోనూ ఆర్టీసీ లాజిస్టిక్ సేవలను ప్రారంభించిందని రంగారెడ్డి రీజియన్ ఏటీఎం రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వేగంగా, భద్రంగా తక్కువ ఖర్చుతో వస్తు, సామగ్రిని రవాణా చేసుకోవచ్చని సూచించారు. త్వరలోనే హోం డెలివరీ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

పరిగి గ్రామీణ: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పరిగి పురపాలిక పరిధిలోని బీజాపూర్ జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొడంగల్ చౌరస్తా వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనక నుంచి వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలంలో దొరికిన ఆధార్ కార్డులో సోమగారి హనుమంతు కాళ్లపూర్, పరిగి మండలం అని ఉంది. మరో వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది. తమకు వివరాలు అందలేదని పోలీసులు తెలిపారు.

కళాశాల సమస్యలు పరిష్కరిస్తాం

పరిగి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యల పరిష్కారానికి దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కళాశాల అధ్యాపకులు తాగునీటి ఎద్దడితో పాటు ప్రహరీ నిర్మించాలని ఆయన్ను కోరారు.

ఉద్యోగ రీత్యా బదిలీలు సహజం

కుల్కచర్ల గ్రామీణ: ఉద్యోగ రీత్యా బదిలీలు సహజమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. ముజాహిద్‌పూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి బదిలీపై వెళుతున్నందున వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

రేషనలైజేషన్ ఉత్తర్వులు సవరిస్తే మేలు

పరిగి, న్యూస్‌టుడే: సమంజసంగా లేని రేషనలైజేషన్ ఉత్తర్వులను రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన నిరసన ప్రదర్శనలో పాల్గొన్న అనంతరం తహసీల్దారు ఆనంద్‌రావుకు వినతిపత్రం అందజేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మహిళలు, నిరుద్యోగులు, చిన్న పెట్టుబడితో హోమ్ బేస్డ్ ప్రోడక్ట్స్ బిజినెస్ ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ✆ 7013544075, 7842877904.

SAREES

మావద్ద కంచి, ఆరతి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

FINANCIAL SERVICES

CHITS

Spot Finance on any Property Plots, Flat Etc & Commitment Chits From 5Lakhs to 5Cr. Ph: 7075075689, 6302822638

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, పరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PERSONAL CLASSIFIEDS

ముఖ్య గమనిక

2011-2013 వరకు ఉన్న పేషంట్లకు సంబంధించిన Case Sheets తీసివేయుచున్నాము. ఎవరైన తమవారికి సంబంధించిన Case Sheet కావాలి అనుకుంటే 7 రోజులలో సాయి సంజీవిని హాస్పిటల్‌కు వచ్చి తీసుకెళ్లగలరు.

గమనిక: పైన తెలిపిన ప్రకటన Medico Legal, జనన మరియు మరణాలకు సంబంధించిన Case sheets లకు వర్తించదు.

ఇట్లు: సాయి సంజీవిని హాస్పిటల్ యాజమాన్యం 11-8-99/44/A(8), సర్వింహాపురి కాలని, కొత్తపేట, హైదరాబాద్-500035. Ph: 9248019460 / 8897161616, 040-24039012-16

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు (TG No.1) Hyd. వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపబడును. ✆ 8247501163, 9160691122.

FOOD

HOME DELIVERY

Special Chicken Dum Biryani with 30 ingredients, 300g, Rs.100 only. అమృత ఆహార్. Ph: 7799442110

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

FLAT FOR SALE

CHIKKADPALLY

3BHK Flat for Sale 3rd Floor N/F, Ashoknagar Main road above Laxmaiah Study Circle. Contact: 9848018122

2BHK, semi furnished, E/F, 990sft, UDS 45 sqyrd, Car Park, CE Colony, Shivam Road. Ph: 9989709828

SAGAR ROAD

2BHK Flats 1200 Sft W/F, Near JB Cricket Ground, Pragathi Nagar Colony, Road No. 2, Turkayamjal. Ph: 9885576549

GENERAL

Honer Aquantis Gopanapalli Hyderabad 1315 sft new semi furnished two bed room flat For Sale Ph: 9441975657

HOUSE FOR SALE

3 yrs old 180sq 2flr 6 units Rent 45k. Sales price 1.9Cr Employee Colony Yapral behind Essar petrol pump. mobile: 8790077897

LAND FOR SALE

SANGAREDDY

10 Acres Land for Sale with 2 Borewells @ Machareddypalli Village, Sadasivpet Mandal. 100% Clear Title. ✆ 94412 00678 / 94400 53404.

SRISAILAM HIGHWAY

Kalwakurthy (New Tirupati NH), Tharnikal. 1 to 20 acres, 100ft NH road bits. Suitable for layouts, hotels, petrol pumps. owner: 8374369629

GENERAL

3 Acres land facing highway at Gopanpally situated 30 Km from Kodangal is for sale. Contact: 09441070427

అరవికరం భూమి (2420 గ॥) గేటెడ్ కమ్యూనిటీ మరియు మామిడి చెట్లుతో జడ్చర్ల తరువాత ఈస్ట్/ వెస్ట్/ సౌత్ 3 రోడ్ల ఫేసింగ్‌తో వెంటనే అమ్మకం. సంప్ర: 98663 11583.

LAND FOR SALE
PARIGI to KODANGAL HIGHWAY ROAD FACING 2 ACRES Land For Sale in Rangampalli Village very near to Parigi, it's Highway Bit
✆ 9848681178

PLOT FOR SALE

BALAPUR

Plot for sale in Shanku Chakra Nagar, Badangpet size 400 yards (60 60). contact: 9985152531

BHEL

Commercial HUDA Colony Plot in Chandanagar Hyderabad 172SQY W/S Corner, SBI RD, For Sale Mob: 9493864912

GACHIBOWLI

Hyd Mumbai Hiway Isnapur/Rudaram RRR 8 Lanes Facing HMDA, RERA, Bank approved Plots available. Ph: 7386112277

SAGAR ROAD

జనహర్ష డ్రీమ్ సిటీ- II & I లలో యాంజల్, మంగళపల్లి, ఆదిభట్ల, మహేశ్వరం, శంషాబాద్, దండుమల్కాపురం పరిసరాలలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును. Ph: 9542261387

SRISAILAM HIGHWAY

HYD Fortune Butterfly City కడ్తాల్ ముచ్చర్ల 4th సిటీకి దగ్గరలో 60 & 40ft CC రోడ్స్, క్లబ్ హౌస్ & స్విమ్మింగ్ పూల్, సూల్స్ Etc. గజం. 14,500/-. 200 S/Y, 400 S/Y కలవు. ✆ 96182 82731.

TO LET

Office space 2BHK rent @ SR Nagar, 1100 sft, East facing, Newly constructed, Lift available, 300 meters from Metro. Ph: 9676665324

COMMERCIAL

Having a Retail Property PRANAVA VAISHNOI BUSINESS PARK Beside Harsha Toyota. 2181 Sft Ground Floor for Showroom Shops Per Sft 190/- Rent. ✆ 90934 55555.

WANTED

700-1000 Sq.Yards Of Open Land For Lease For Sports Arena. In And Around: Hitec City, Madhapur, Gachibowli, Kondapur, Manikonda, Gandipet & Kokapet. Contact: 9032830222.

JOBS

KFC Hiring part / Full Time Jobs in Hyderabad (Manikonda, Kapil Towers) SSC Pass 18yrs above Male / Female Sal : 15000/- with Accommodation Cont: 8688442326, 8885949720.

Wanted Team/ Individual of Sales Persons in Rajyog Paints with Min. 3 Yrs Exp. in Paint Industry. Areas: MNCL, ADBD, PDPL, NRM, MHBD, KMNR, TNG, RR Dist VKB, MBNR & Hyd. Emil: rupesh@rajyogpaints.com, 9100112517.

A Medical Equipment Company needs Admin Staff (F) Sales & Service Engineers (BE/ B.Tech preferred) ✆ 6305924030, 6305924029.

డిజిటల్ ప్రింటర్స్ నందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. హైదరాబాద్‌లో Min. Comp. నాలెడ్జ్ ఉండవలెను. పురుషులు మాత్రమే సంప్రదించండి. ✆ 9989374446.

ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో లీగల్ మరియు లైజెనింగ్ పనిచేయుటకు రిటైర్డ్ మండల రెవెన్యూ ఆఫీసర్ MRO కన్సల్టెంట్‌గా కావలెను. Ph: 8498080849.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

అర్జెంట్ ఔట్ సోర్సింగ్‌లో వెరిఫికేషన్ ఎగ్జిక్యూటివ్స్ - డిగ్రీ కావలెను. Sal: 21K + అలవెన్సెస్. Age: Below - 40 Y. Bike Must. ✆ 7075977030.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 9182260297.

MARKETING/ SALES

మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. P/F టైం, జీ/కమీషన్: నెలకు 1 లక్ష రూ|| వరకు సంపాదన. రియల్ ఎస్టేట్ కంపెనీ Hyd. కోకాపేట్, మోకిలా, శంకర్‌పల్లిలో విల్లాస్, ప్లాట్స్ సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కమీషన్+ 2 వీలర్+ రూం+ భో||+ డ్రెస్ ఫ్రీ. అనుభవం లేకున్నా. ✆ 7416396781.

PART TIME

ప్రతిదినం ఆఫీసును శుభ్రపరుచుటకు పనిమనిషి కావలెను. మంచి జీతం. జయసింహ Study Circle, రైతుబజార్ ఎదురుగా, వికారాబాద్. Ph: 9000803380

TOURS AND TRAVELS

కాశీ, కామాఖ్య+గంగాసాగర్ నవద్వారకలు, దివ్యదేశాలు నేపాల్ + ముక్తినాథ్, కేరళ+శబరి, కర్ణాటక, తెలంగాణ & ఆంధ్రా టూర్స్. సాయిచరణ్ ✆ 93983 36779.

కాశీ నేపాల్ యాత్రలు 15 Oct 12 రో|| 20 యా. కాశీ రామేశ్వరం Nov 2, 17 రో|| 24 యా. టిఫిన్+ భో+ వసతితో 50% డిస్కౌంట్. మా టూర్, Hyd. 9493652100, 6304230161.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళులు



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు

కొడంగల్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతిని శనివారం ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు పాల్గొన్నారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సభ్యులు బందెప్ప, భీమేష్, రవి, ఆంజనేయులు మహేష్, రాజు పాల్గొన్నారు.

తాండూరు గ్రామీణ, న్యూస్‌టుడే: భారతీయుల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఉరికంబం ఎక్కిన భగత్‌సింగ్ త్యాగధనుడని, ప్రజలు ఆయన్ని మరిచిపోలేరని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు సిరియాల్ కొనియాడారు. ఐనెల్లి శివారులోని ఆదర్శ పాఠశాలలో భగత్‌సింగ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీధర్, ప్రకాశ్‌గౌడ్ పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

వికారాబాద్, న్యూస్‌టుడే: గంజాయి విక్రేతను అరెస్టు చేసి 176 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్న సంఘటన వికారాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం జరిగింది. వికారాబాద్ ఆబ్కారీ సీఐ రాఘవీణ తెలిపిన వివరాలు.. విశ్వసనీయ సమాచారం మేరకు ఆబ్కారీ ఎస్సైలు ప్రేమ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసలు నిఘా వేశారు. కర్ణాటక రాష్ట్రంలోని వాడి తాలూకాకు చెందిన ఎం.డి.గఫార్ గంజాయి విక్రయిస్తుండగా, అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు.

ఆలయ పునర్నిర్మాణానికి కృషి

దౌల్తాబాద్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని పెద్దచెరువు గట్టుపై వెలిసిన ఆలయాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వ హయంలో గుడి నిర్మాణానికి దేవాదాయ శాఖకు రూ.10లక్షల నగదును డిపాజిట్ చేశామన్నారు. దీంతో ప్రభుత్వం నుంచి ఆలయ నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేసిందని నాయకులు వివరించారు. అనంతరం ఆరు గ్యారంటీ పథకంలో భాగంగా లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ల కార్డులను అందించారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు వెంకట్‌రావు, వీరన్న తదితరులున్నారు.

కొత్లాపూర్(తాండూరు గ్రామీణ): కొత్లాపూర్ రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యవసాయ సహకార సంఘాల ఉపాధ్యక్షుడు రవీందర్‌గౌడ్ ఆకాంక్షించారు. ఆలయ నూతన ఛైర్మన్‌గా పట్లోళ్ల నవీన్‌రెడ్డిని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ప్రకటించడంతో కొత్త ఛైర్మన్‌ను సన్మానించారు.

మహిమాన్వితం జుంటిపల్లి క్షేత్రం

యాలాల, న్యూస్‌టుడే: జుంటిపల్లి శ్రీసీతా రామచంద్రస్వామి క్షేత్రం మహిమాన్విత క్షేత్రంగా విరజిల్లుతోందని ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ వైస్ ఛైర్మన్ సంగెం రవిగౌడ్ అన్నారు. శనివారం ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచి వెంకట్‌రెడ్డి, ఛైర్మన్ హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ మందం పాలిథీన్ సంచులు వినియోగించవద్దు

కుల్కచర్ల, న్యూస్‌టుడే: పర్యావరణానికి హానికరంగా మారిన తక్కువ మందం పాలిథీన్ కవర్లు వినియోగించవద్దని చౌడాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో దుకాణాల నిర్వాహకులకు అవగాహనను కల్పించారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: ఆరోగ్య ప్రయోజనాలు చేకూర్చే పోషకాహారంపై గర్భిణులు, తల్లులకు అవగాహన ఉండాలని పర్యవేక్షణ అధికారిణి పుష్పలత సూచించారు. పోషణ మాసోత్సవం సందర్భంగా మోమిన్‌పేట అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

తాండూరు గ్రామీణ: బిడ్డలకు ముర్రుపాలు తాగిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ తాండూరు సీడీపీవో కాంతారావు అన్నారు. కరణ్‌కోట పంచాయతీ కార్యాలయంలో పోషణ మాసం కార్యక్రమాల్లో సహాయ సీడీపీఓ శ్రీలక్ష్మీతో కలిసి సీడీపీవో మాట్లాడారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

బొంరాస్‌పేట (కొడంగల్), న్యూస్‌టుడే: కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు శనివారం చెక్కుల పంపిణీ చేశారు. బొంరాస్‌పేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 41 మంది లబ్ధిదారులకు రూ.47 లక్షల విలువైన చెక్కులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతిరెడ్డి, 'కడా' ప్రత్యేక అధికారి వెంకట్‌ల చేతుల మీదుగా అందించారు.

వాలీబాల్‌లో పూడూరు బాలికల విజయం

పూడూరు, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్‌లో జరుగుతున్న పోటీల్లో పూడూరు ఉన్నత పాఠశాల బాలికలు సత్తా చాటారు. అండర్ 17 బాలికల విభాగంలో వాలీబాల్ పోటీల్లో మూడు మండలాల నుంచి 16 జట్లు తలపడగా శనివారం జరిగిన ఫైనల్‌లో పూడూరు బాలికల జట్టు సత్తాచాటి ప్రథమ స్థానంలో నిలిచిందని పీడీ శివయ్య తెలిపారు.

మహిళా కార్యవర్గం ఎన్నిక

తాండూరు గ్రామీణ: గౌతాపూర్ శివారు బసవేశ్వరనగర్‌లో మహిళా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు శనివారం వెల్లడించారు. గౌరవ అధ్యక్షురాలిగా వాలికావ్యశ్రీ, అధ్యక్షురాలిగా జొన్నలశివజ్యోతి, ఉపాధ్యక్షురాలు రజితారెడ్డి, ప్రధాన కార్యదర్శి వాలిప్రభావతి తదితరులు ఎన్నికైనట్లు తెలిపారు. నూతన మహిళా సంఘాల ఆధ్వర్యంలో అక్టోబరు 3 నుంచి 11 తేదీ వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తామన్నారు.

మహిళలపై చిన్నచూపు తగదు

కుల్కచర్ల, న్యూస్‌టుడే: మహిళలను చిన్నచూపు సరికాదని, వారు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని కేజీబీవీ ఎస్‌వో దేవి అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో బాలికల చదువుపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

కాంగ్రెస్‌తోనే పేదలందరికీ న్యాయం

కుల్కచర్ల గ్రామీణ: కాంగ్రెస్‌తోనే పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కుల్కచర్ల మండల బ్లాక్ బీ అధ్యక్షుడు భరత్ అన్నారు. అంతారం, చెరువుముందలి తండాలో గ్యాస్ సబ్సిడీ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, పంచాయతీ కార్యదర్శి అనిత, నాయకులు గోపాల్ నాయక్ శ్రీనివాస్ నాయక్, అంజిలయ్య గౌడ్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ పాటించకుంటే కఠిన చర్యలు

పెద్దేముల్, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి నర్సింగ్ రావు అన్నారు. శనివారం రుద్రారం నాగులపల్లి గోపాల్‌పూర్ పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.

సంస్థ సేవలు పేదలకు వరం : ఎంపీడీవో



విద్యార్థులకు కిట్లు అందిస్తున్న మహేష్‌బాబు

దోమ: సంస్థ సేవలు పేదవిద్యార్థులకు ప్రయోజనమని దోమ మండల అభివృద్ధి అధికారి మహేష్‌బాబు అన్నారు. శనివారం అంకిత సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఐలాబాద్‌లో అంగన్‌వాడీ విద్యార్థులకు బ్యాగ్‌లు, కిట్లు అందించారు. ఈ సంర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత పేదలు ఆర్థిక భారంతో తమపిల్లలకు కనీసం బ్యాగులు, చెప్పులు కొనివ్వడం లేదన్నారు.

భౌతికశాస్త్ర ప్రయోగాలకు తరలిన విద్యార్థులు



కొడంగల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

కొడంగల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భౌతిక, రసాయన శాస్త్రానికి చెందిన విద్యార్థులు శనివారం హైదరాబాద్‌లోని ఏఆర్‌సీఐ ల్యాబ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకుడు రాంబాబు మాట్లాడుతూ.. విద్యార్థులకు క్షేత్రస్థాయిలో ప్రయోగాలు చేయడం వలన విజ్ఞాన శాస్త్రంపై ఎక్కువగా ఆసక్తి ఉంటుందని అందుకోసం ఈ ప్రయోగశాలకు తీసుకొని రావడం జరిగిందని ఆయన తెలిపారు.